# RK అగ్ని న్యూస్

The Power Of Truth

9441533080 - 8309890844

మే : 12 ఆదివారం సంపుటి : 28 సంచిక : 117




2 లో

## ముస్లిం ల ఓట్లు అడిగే హక్కు టీడీపీకి లేదు

- జిల్లా ఇచ్చేది జగనే
- ఏపి ముస్లిం ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ షంషీర్ ఆలీబేగ్

### ముస్లిం మైనారిటీలపై 100 కు పైగా

## వైసీపీ నాయకుల దాడులు

- తెలుగుదేశం జనసేన ముస్లిం మైనారిటీ నేతలు




అగ్ని న్యూస్, మార్కాపురం: పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో తెలుగుదేశం, జనసేన ముస్లిం మైనారిటీల నేతలు శనివారం ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు వైసిపి నాయకుల దాస్టికానికి నంద్యాలలో అబ్దుల్ సలాం కుటుంబం ఆత్మహత్య చేసుకున్నారని, అలాగే చదువుల తల్లి మిస్బా వైసిపి గుండాల వేధింపులకు బలైందని రాష్ట్రంలో వైసీపీ నాయకులు 100కు పైగా ముస్లిం మైనారిటీలపై దాడులు జరిపారని అన్నారు. వారు మాట్లాడుతూ వైసిపి ఐదేళ్ల పాలనలో మైనారిటీ సబ్సిడీ లోన్ ఎత్తివేసారని , తెలుగుదేశం ప్రభుత్వంలో అమలుపరిచిన మైనారిటీలకు విదేశీ విద్య పథకమును ఎత్తివేసారని రాష్ట్రంలో ఎక్కడ చూసినా ముస్లిం మైనారిటీను వైసీపీ నాయకులు వేధించారని అది ఏ ముస్లిం మైనారిటీ వ్యక్తులు మరచిపోలేదు అని అన్నారు. తాము మార్కాపురం పట్టణంలోని 2 లో

### 10వ వార్డు లో హోరెత్తిన

## వైకాపా ర్యాలీ

- షెక్షావలి ఆధ్వర్యంలో అట్టహాసంగా ప్రచారం
- పాల్గొన్న అన్నా,జంకె





అగ్ని న్యూస్, మార్కాపురం: పట్టణంలోని 10 వ వార్డు లో శనివారం సాయంత్రం వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నిర్వహించిన ప్రచార ర్యాలీ అట్టహాసంగా సాగింది. మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ షెక్షావలి ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీలో మార్కాపురం ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు, జిల్లా వైయస్సార్ కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్నా రాంబాబు మాట్లాడుతూ 13వ తేదీ జరిగే ఎన్నికల్లో మంచి కి మద్దతు ఇవ్వాలని కోరారు. ఎమ్మెల్యే గా తనను, ఎంపీ గా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ని ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. జగన్ మోహన్ రెడ్డి ని మరోసారి ముఖ్యమంత్రి గా చేయడం ద్వారా సంక్షేమ పథకాలు అమలు జరుపుకోవాలని కోరారు. జంకె వెంకటరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు జరగాలంటే జగనన్న ప్రభుత్వం మరోసారి 2 లో

## ఎన్నికల ముందు వైసీపీలోకి చేరికలు

- గిద్దలూరు లో వైసీపీ గెలుపు క్లియర్
- కుందూరు సమక్షంలో గిద్దలూరు 18వ వార్డుకు చెందిన 30 కుటుంబాలు టీడీపీని వీడి వైసీపీలోకి



అగ్ని న్యూస్,గిద్దలూరు: మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డు నల్లబండ బజార్ కు చెందిన దాదాపు 30 కుటుంబాలు గిద్దలూరు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు నాగార్జున రెడ్డి సమక్షంలో, 18 వ వార్డు కౌన్సిలర్ షెక్షావలి, మహిళ నాయకురాలు రాణి నాయకత్వంలో టీడీపీని వీడి వైసీపీలోకి చేరారు. పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి ఎమ్మెల్యే అభ్యర్థి కేపీ నాగార్జున రెడ్డి సాధారంగా ఆహ్వానించారు. గిద్దలూరులో గెలిచేది వైసీపీయే అని,మే 13న జరగబోవు ఎన్నికల్లో వైసీపీ గెలుపుకు కృషి చేస్తామని పార్టీలో చేరిన వారు తెలిపారు.

### ఎర్రగొండపాలెం...

## వైకాపా కు అడ్డా!

- తాటిపర్తి విజయం లాంచనమే..!!



3 లో

## ముస్లిం ల ఓట్లు అడిగే హక్కు టీడీపీకి లేదు

మొదటి పేజి తరువాయి

అగ్ని న్యూస్, మార్కాపురం: రాష్ట్రంలో బీజేపీ తో జతకట్టిన టీడీపీ నాయకులు, ముస్లిం లను ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతారని ఎపి ముస్లింఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ షంషీర్ ఆలీబేగ్ ప్రశ్నించారు. ముస్లిం రిజర్వేషన్ నాలుగు శాతం తొలగిస్తామని బీజేపీ ప్రకటించింది,మరి మీపార్టీ నాయకులు ఏం సమాధానం చెబుతారు అని అన్నారు. ముస్లిం ఆత్మీయ సమావేశాలకు మీ కూటమి లోని బీజేపీ నాయకులను ఎందుకు పిలవడం లేదో చెప్పాలని ప్రశ్నించారు. మార్కాపురం జిల్లా రావాలంటే, ముందు పార్లమెంటు కావాలని, పార్లమెంటు ఆధారంగా జిల్లా ఏర్పాటు చేస్తారని తెలిపారు. జగన్ మోహన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి అయ్యాక, మార్కాపురం పార్లమెంటు, జిల్లా ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఇవన్నీ పట్టించుకోకుండా టీడీపీ నాయకులు జిల్లా ఇస్తాం అంటూ జనాలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. విలేకరుల సమావేశంలో డాక్టర్ మఖ్బుల్ బాష, నజీర్,కో ఆప్షన్ మెంబర్ అమీరుల్లా ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

### ముస్లిం మైనారిటీలపై 100 కు పైగా

## వైసీపీ నాయకుల దాడులు

మొదటి పేజి తరువాయి

ప్రతి ముస్లిం మైనారిటీలను కలిసామని దాదాపు అందరూ ముస్లిం మైనారిటీలు వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేయడానికి సిద్ధపడ్డారని అన్నారు.ఈ వైసిపి ముస్లిం మైనారిటీల  నాయకులమని చెప్పుకుంటున్న  వారు మాత్రమే వైసిపి పార్టీ ద్వారా లబ్ధి పొందాలని మిగతా మార్కాపురం పట్టణంలో ఏముస్లిం మైనారిటీ కుటుంబం ఈ వైసిపి ఐదేళ్ల పాలనలో లబ్ధి పొందలేదని అందుకే వచ్చే ఎన్నికల్లో  తెలుగుదేశం అభ్యర్థి కందుల నారాయణరెడ్డి కి ముస్లిం మైనారిటీ లందరూ ఓటు వేయబోతున్నారని  అన్నారు.ఈ ప్రెస్ మీట్ లో  పట్టణ టిడిపి అధ్యక్షులు డాక్టర్ షేక్ మౌలాలి, జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ సాదిక్,  తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ముస్లిం మైనారిటీ కార్యదర్శి పటాన్ ఇబ్రహీం, పటాన్ నాగూర్ ఖాన్, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ముస్లిం మైనారిటీ అధ్యక్షులు షేక్ మహబూబ్ బాషా, మాజీ కౌన్సిలర్ షేక్ షరీఫ్, షాకీర్ బేగ్, షేక్ వలి, షేక్ నూరుల్లా పాల్గొన్నారు.

## 10వ వార్డు లో హెూరెత్తిన  వైకాపా ర్యాలీ

మొదటి పేజి తరువాయి

అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని అన్నారు. ర్యాలీలో వేలాదిమంది మహిళలు పాల్గొన్నారు. జై జగన్, జై అన్నా రాంబాబు అంటూ నినదించారు. ర్యాలీలో నాయకులు చిర్లంచర్ల బాలమురళీకృష్ణ, గుంటక సుబ్బారెడ్డి, గొలమారు శ్రీనివాసరెడ్డి, ఇస్మాయిల్ ,డాక్టర్ మఖ్బుల్ బాష,గుంటక వెంకటరెడ్డి, పియల్పీ యాదవ్,కౌన్సిలర్ లు కశ్శెట్టి నగేష్, చిన్న షెక్షావలి, కరీం బాషా,ఎమ్మని నాగ అరుణ,కరీమున్నిషా,నాసర్ వలి, పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.




## 40 వైసీపీ కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరిక



అగ్ని న్యూస్,మార్కాపురం: తర్లుపాడు మండలం కారుమానుపల్లి గ్రామానికి చెందిన 40 కుటుంబాలు శనివారం మార్కాపురం లోని మాగుంట కార్యాలయంలో  ఒంగోలు పార్లమెంటు ఎన్డీఏ  కూటమి అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డి తనయులు యువ నాయకులు మాగుంట రాఘవ రెడ్డి మార్కాపురం శాసనసభ ఎన్డీఏ కూటమి అభ్యర్థి కందుల నారాయణ రెడ్డి సమక్షం లో టిడిపిలో చేరారు. పార్టీలో చేరిన వారిలో కొండ రామసుబ్బారెడ్డి, దొండపాటి అల్లూరి రెడ్డి ఆధ్వర్యం లో వై. యస్. ఆర్. సి. పి ని వీడి తెలుగుదేశం పార్టీ లో చేరడం జరిగింది.

## రానున్న ఎన్నికల్లో వైసిపీ సైన్యం జగనన్నను సీఎం చేసుకుందాం

## నియోజకవర్గ అభివృద్ధి ఎల్లవేళలా అందుబాటులో ఉండి కృషి చేస్తా

### - ఘన స్వాగతం పలికిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు



అగ్ని న్యూస్,గిద్దలూరు: మే నెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి పై ఒకటి, ఎమ్మెల్యే అభ్యర్థి పై మరొకటి  రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తు పై ప్రతి ఒక్కరూ ఓటు వేసి వేయించి గెలిపించాలని గిద్దలూరు వైసీపీ అభ్యర్థి కుందూరు నాగార్జున రెడ్డి అభ్యర్థించారు.శనివారం గిద్దలూరు పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్ నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు కుందూరు నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ ఏర్పాటు చేశారు.మొదటగా గాంధీ బొమ్మ సెంటర్ లోని వినాయక గుడిలో కుందూరు కుటుంబ సమేతంగా పూజలు నిర్వహించారు. అనంతరం గిద్దలూరు పట్టణంలోని గాంధీబొమ్మ సెంటర్ నుంచి అమ్మవారి శాల బజార్, గణేష్ నగర్, చిన్న మార్కెట్ మీదుగా ఆర్టీసీ బస్టాండ్ వరకు వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల మధ్య భారీ ర్యాలీ జరిగింది.ఈ సందర్భంగా కుందూరు నాగార్జున రెడ్డి మాట్లాడుతూ  ప్రతి పేదవానికి మంచి చేయాలన్నదే జగనన్న లక్ష్యం అన్నారు.అలాంటి మంచి చేస్తున్న ప్రభుత్వానికి మనమందరం అండగాఉండి రానున్నఎన్నికల్లో జగనన్న బల పరచిన వైసీపీ అభ్యర్థులను గెలిపించాలన్నారు.గిద్దలూరు నియోజకవర్గ అభివృద్ధి కి నేను ఎల్లవేళలా అందుబాటులో ఉండి కృషి చేస్తామన్నారు.గత ఐదేళ్ల జగనన్న పాలనలో లక్షలాది కుటుంభాలకు లబ్ది చేకూరిందన్నారు. సంక్షేమం, అభివృద్దే లక్ష్యంగా పనిచేసిన జగనన్న పాలన ను మరలా అత్యధిక మెజారిటీ తో గెలిపించుకుందామన్నారు.ముందుగా పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులుభారీ గజమాలతో నాగార్జున రెడ్డిని సన్మానించారు.ఈ కార్యక్రమంలో గిద్దలూరు మండలం మరియు మున్సిపాలిటీ పరిధిలోని వైసీపీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో:
అగ్ని దిన పత్రికలో  మీ ఇష్టమైన వారికి జన్మదిన  శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే   only soft copy

# విచ్చలవిడిగా గోతాలతో మద్యం సరఫరా

## - చూసి చూడనట్టు ఉన్న అధికారులు




అగ్ని న్యూస్,గిద్దలూరు: గిద్దలూరు లోని వేగాస్ బార్ రెస్టారెంట్ నుండి విచ్చలవిడి గా గోతాలతో మద్యం సరఫరా చేస్తూన్నా సంబంధిత అధికారులు చూసి చూడన ట్టు వ్యవహరిస్తున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. మామూలుగా ఒక వ్యక్తికి ఒకటి లేక రెండు బాటిల్స్ మాత్రమే ఇవ్వాల్సిన రూల్స్ ఉండగా బార్ సమీపంలో లొనే సెబ్ అధికారులు ఉండి కూడా ఇలా విచ్చలవిడిగా మందు సరఫరా చేస్తుంటే సెబ్ అధికారులు పోలీస్ లు, ఎన్నికల కమిషన్ ఏం చేస్తున్నట్టు అని ప్రజలు సందేహ ప డుతున్నారు.ఐదు లేక పది బాటిల్స్ పట్టుకునే అధికారులు గోతాలతో సరఫరా చేసే మద్యాన్ని ఎందుకు పట్టుకోలేరూ అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.



## పందిళ్ళపల్లి గ్రామంలో కుందూరు కోమలత రెడ్డి ప్రచారం

అగ్ని న్యూస్,బేస్తవారిపేట:ఎన్నికల ప్రచారం లో భాగంగా చివరి రోజు బేస్తవారిపే ట మండలం పందిళ్ళపల్లి గ్రామానికి వచ్చిన కుందూరు కోమలత రెడ్డికి పందిళ్ళ పల్లి గ్రామ ప్రజలు అఖండ స్వాగతం పలికారు.సోమవారం జరిగే సార్వత్రిక ఎన్ని కలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గిద్దలూరు నియోజకవర్గ అభ్యర్థి కే నాగార్జున రె డ్డి అఖండ మెజార్టీతో గెలవబోతున్నందుకు శుభాకంక్షాలు తెలిపారు. అనంతరం కుందూరు కోమలత రెడ్డి విస్తృతంగా గ్రామంలో పర్యటించారు. ప్రతి గడప కెళ్ళి అందర్నీ పలకరిస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని మ రల జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి చేసుకోవాలని, అదేవిధంగా గిద్దలూరు నియోజ కవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు నాగార్జున రెడ్డిని, ఒంగోలు పా ర్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని మనందరం ఓటు వేసి అఖండ మెజార్టీత గెలిపించాలని అందరికీ చెబుతూ పర్యటన ముగించడం జరిగింది.ఈ కార్యక్రమం లో పందిళ్ళపల్లి మాజీ సర్పంచ్ కర్నాటి మోహన్ రెడ్డి, ప్రస్తుత సర్పంచ్ పోలక సు బ్బారెడ్డి, మాజీ సర్పంచ్ కర్నాటి లేపాక్షి రెడ్డి, మాజీ ఎంపీటీసీ చిలకల కేశవరెడ్డి, గి ద్దలూరు నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ ఉప్పులూరు సుధాకర్ రెడ్డి, కర్నా టి అయ్యప్ప రెడ్డి, ముతకపల్లి రామిరెడ్డి, కుందూరు రామచంద్రారెడ్డి, కార్యకర్తలు నాయకులు పాల్గొని విజయవంతం చేశారు.

# ఎర్రగొండపాలెం... వైకాపా కు అడ్డా!

అగ్ని న్యూస్, ఎర్రగొండపాలెం: ఉమ్మడి ప్రకాశం జిల్లాలోనీ కొన్ని నియోజకవర్గాలలో గెలుపు.. మరి కొన్ని నియోజ కవర్గాలో ఓడిన తెలుగుదేశం పార్టీకి గత రెండు దశాబ్దాల్లో గెలుపు రుచి చూపించని నియోజకవర్గం ఎర్రగొండపాలెం నియోజకవర్గంఅని చెప్పవచ్చును. ముఖ్యంగా ఆ నియోజకవర్గాల్లో ఎన్ని ప్రయత్నాలు చేసినా.. ఎందరు అభ్యర్థులను మార్చినా ఆ పార్టీ గెలుపు తీరం చేరలేకపోతోంది. గతంలో వైఎస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్కు,తర్వాత జగన్ నేతృత్వంలో వైఎస్సార్సీపీకి నియోజకవర్గం పట్టుగొమ్మలుగా మారడమే దీనికి కారణం. అటువంటి నియోజకవర్గమే ప్రకాశం జిల్లా ఎర్రగొండపాలెం నియోజకవర్గం. ప్రస్తుతం వైసిపి అభ్యర్థి గా తాటిపర్తి చంద్రశేఖర్ పోటీ చేస్తున్న ఈ నియోజకవర్గం ఏర్పడినప్పటి నుంచీ టీడీపీకి చేదు ఫలితాలనే రుచి చూపిస్తోంది. నియోజకవర్గంకు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగాతాటిపర్తి చంద్రశేఖర్ బాధ్యతలు చేపట్టాక ముందు టిడిపి అభ్యర్థి కి కొంచెం అనుకూల పరిస్థితులు ఉన్నా, తాటిపర్తికి ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి బాధ్యతలు అప్పగించిన తర్వాత పరిస్థితులు ఆయన వైపు తిరిగాయి...ఎక్కడ చూసినా ఎవరు మాట్లాడుకున్న తాటిపర్తి మంచివాడు అనే పేరు మార్మోగుతోంది...తక్కువ కాలంలో ఇంతలా ప్రజల హృదయాల్లో చొచ్చుకు పోయిన ఆయన చేసిన మంచి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. తాటిపర్తి చంద్రశేఖర్ అం టే ఒక బ్రాండ్...అంటూ నియోజకవర్గ ప్రజల నోట వినిపిస్తుంది...తాటిపర్తిను దగ్గరగా చూసిన వారెవ్వరూ ఆయన్ని వదులుకోరు. ఎర్రగొండపాలెం నియోజకనియోజకవర్గములో 3 సం" క్రితం టీడీపీ అభ్యర్థి బాధ్యతలు చేపట్టి ప్రచా రం చేస్తున్న, 3 నెలల ముందు వైసిపి అభ్యర్థి గా తాటిపర్తి చంద్రశేఖర్ ను ప్రకటించిన తర్వాత రాజకీయ సమీకరణా లు పూర్తిగా వైసిపికి అనుకూలంగా మారాయి..ఆయన మొదటగా నియోజకవర్గంలోనీ ప్రధాన సమస్య నీటి సమస్య పరిష్కారం కొరకు సొంత నిధులతో బోర్ లు వేయించి తాగునీటి సమస్య పరిష్కరించడం, అలాగే ట్యాంకర్ ల బిల్లు లు చాలాకాలం నుండి ఇవ్వకపోవడంతో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారికి ట్యాంకర్ ల బిల్లులు మంజూరు చేసేవరకు భ గీరథ ప్రయత్నం చేశారు.. ఇలా అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేయడంతో ఎర్రగొండపాలెం ప్రజలు పూర్తిగా చ ంద్రశేఖర్ గెలుపుకు నాంది పలికినట్లయిందాన్ని విశ్లేషకుల అభిప్రాయం..ఏదైతేనేమీ సోమవారం జరిగే ఎలక్షన్ పోలి ంగ్ లో ప్రజలు ఆయనకు పట్టం కట్టడానికి సిద్ధమయ్యారు అని చెప్పుకోవచ్చును...!

# ఎర్రగొండపాలెం లో గూడూరి గెలుపు ఖాయం



అగ్ని న్యూస్, ఎర్రగొండపాలెం: టీడీపీ అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబు మూడేళ్ల నుంచి వైపాలెం లో మకాం వేసి పని చేస్తున్నారు. వైసీపీ రెండు పర్యాయాలు అక్కడ గెలుపొందిన మంత్రి సురేష్ ను బదిలీ చేసి స్థానికేతరుడైన చంద్రశేఖర్ ను రంగంలోకి దింపింది. సింగరాయకొండకు చెందిన చంద్రశేఖర్ వ్యాపారపరంగా హైదరాబాద్ లో ఉండే వ్యక్తి.టీడీ పీ కూటమి అభ్యర్థి ఎరిక్షన్ బాబు మూడేళ్లుగా కాలికి బలపం కట్టుకుని నియోజకవర్గంలో తిరిగి తనదైన పనితీరుతో ఓటర్లనే గాక అన్నిపార్టీల నాయకుల విశ్వాసం పొందారు. వైసీపీలో అభ్యర్థిని మార్చినా రెండు గ్రూపుల్లోని విభేదాలు సమిసి పోలేదు. దీనికి తోడు రెడ్డి సామాజికవర్గంలో బలమైనవర్గం టీడీపీలో చేరిపో యింది. పుల్లలచెరువు మండలం లో ఎరిక్షన్ బాబు అనుకూల వాతావరణం పూర్తిగా నెలకొంది. గిరిజనుల్లో ఎరిక్షన్ బాబు వ్యక్తి గతప్రభావం పెరిగింది కమ్మ, కాపు సామాజిక వర్గాల పూర్తి మద్దతు ఆయనకు లభిస్తోంది. డాక్టరుగా పేదవర్గాలతో పరిచయాలు ఉన్న మన్నె రవీంద్ర, ఇతర నాయకులు సమష్టిగా పనిచేస్తున్నారు. వైసీపీ పక్షాన చూస్తే అంతో ఇంతో త్రిపురాంతకం మండలంలో మినహా ఆపార్టీ నాయకులు సమష్టిగా పనిచేస్తున్న దాఖలాలు లేవు.

## కలిసొస్తున్న మాగుంట పరిచయాలు

మూడు నియోజకవర్గాల్లో టీడీపీ ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులరెడ్డికి ఉన్న విస్తృత పరిచయాలు కూడా ఆపార్టీ అభ్యర్థులకు కలిసొస్తున్నాయి. ఆయనకు మద్దతుగా అనేకమంది వైసీపీ నాయకులు, ద్వితీయశ్రేణి నేతలు టీడీపీకి జై కొడుతున్నారు. మాగుంట, ఆయన కుమారుడు రాఘవరెడ్డి కూడా విస్తృతంగా పర్యటించి గ్రామ, వార్డుస్థాయిలో తమ కున్న పరిచయస్తులందరినీ పార్టీలో చేర్చటమో లేక వారిని ఇనాక్టివ్ చేయడమో చేస్తున్నారు. వైసీపీ ఎంపీ అభ్యర్థి చెవి రెడ్డికి స్థానికేతరుడు, అందుబాటులో ఉండడు అన్న అభిప్రాయంతో ప్రతికూల పరిస్థితి కనబడుతుంది.


## బాబు సూపర్ 6 పథకాలే టీడీపీని గెలిపిస్తాయి



అగ్ని న్యూస్, త్రిపురాంతరం:బాబు సూపర్ 6 పథకాలే టీడీపీని గెలిపిస్తాయని డాక్టర్ గూడూరి చెల్సియా తెలిపారు.మండలంలోని సంగం తండాగ్రామంలో శనివారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో భాగంగా యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబు  కుమార్తె డాక్టర్ గూడూరి చెల్సియా,మన్నే రవీంద్ర కోడలు మన్నే రాధిక లు పాల్గొని గ్రామంలో రోడ్ షో నిర్వహించారు.బాబు సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించి గిరిజనులకు వైసీపీ ప్రభుత్వం ఐటిడిఏ రద్దుచేసి  గిరిజనుల పొట్ట కొట్టిందని తెలిపారు. టిడిపి అధికారంలోకి రాగానే ఐటీడీఏ ను  పునరుద్ధరిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## 40 లీటర్ల నాటు సారా పట్టివేత

### - 1600 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం
### - ఇద్దరి అరెస్ట్



అగ్ని న్యూస్, మార్కాపురం:  మార్కాపురం స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో స్టేషన్ పరిధి లోని మార్కాపురం మండలం ఇడుపూరు గ్రామం  సమీపం లో గుండ్లకమ్మ వాగు వద్ద నాటు సారా తయారు చేస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసి వద్ద నుండి 40 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్నట్లు మార్కాపురం ఎస్ ఈ బి ఇన్స్పెక్టర్ కే శ్రీనివాస రావు,సబ్ ఇన్స్పెక్టర్ ఎంవీ గోపాల కృష్ణ లు తెలిపారు. పెద్దారవీడు మండలం గొబ్బురు గ్రామానికి చెందిన  నల్లపాటీ చిన గురుమూర్తి, పెద్దరవీడు చెంచు కాలని కి చెందిన కుడుముల పెద్దయ్య  అను వ్యక్తులు అక్రమం గా నాటు సారాయి తయారు చేస్తుండగా  వారిని పట్టుకొని వారి వద్ద నుండి నాటు సారా,నాటు సారాయి తయారు చేయుటకు సిద్ధం గా ఉంచిన 1600 లీటర్ల  బెల్లం వూటను పారబోసి ధ్వంసం చేయడం జరిగిందని వారు తెలిపారు.అలాగే గురుమూర్తి కి చెందిన బైక్ ను, నాటు సారా తయారీకి అవసరమైన ముడి పదార్థమైన బెల్లం.ను సరఫరా చేసిన మార్కాపురం పట్టణానికి చెందిన కనమర్లపూడి ప్రసాద్ అను వ్యాపారిని సైతం ఈ కేసు లో ముద్దాయి గా చేర్చటం జరిగిందని తెలిపారు.

## ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో:

## కూటమి అభ్యర్థులను గెలిపించండి

### - జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ ఉమ్మడి కాశీనాథ్



అగ్ని న్యూస్,మార్కాపురం:  పట్టణంలోని ఎస్టేట్, రాయవరం గ్రామంలో శనివారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో భాగంగా జనసేన,తెలుగుదేశం, బీజేపీ పార్టీల మార్కాపురం నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి కందుల నారాయణరెడ్డిని ,ఒంగోలు పార్లమెంట్ ఉమ్మడి అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డిని గెలిపించాలని జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు.

## ఇక నుంచి మార్కాపురంలో నే మాగుంట మకాం

### - ప్రజలకు మరింత చేరువయ్యేందుకు ఈ నిర్ణయం



అగ్ని న్యూస్,మార్కాపురం:ఎన్డీఏ కూటమి ఒంగోలు పార్లమెంటు అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డి మార్కాపురంలో స్థిరనివాసం ఏర్పర్చుకుని ఇకనుంచి కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉంటారని మాగుంట కార్యాలయం వెల్లడించింది. మార్కాపురం పట్టణంలోని మాగుంట కార్యాలయంలో మాగుంట శ్రీనివాసులు రెడ్డి అందుబాటులోఉంటారని, కావున తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మాగుంట అభిమానులు ప్రజలు సహకరించాలని మాగుంట కార్యాలయం వెల్లడించింది.ఈ సందర్భంగా మాగుంట శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ రానున్నదిప్రజాప్రభుత్వమేనని, ప్రజలకు మరింత సేవ చేసేందుకు, ప్రజలతో మమేకం అయ్యేందుకు మార్కాపురంలో ఉంటున్నట్లుఆయన తెలిపారు. పశ్చిమ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసి, పశ్చిమ ప్రాంత ప్రజలకు వెలుగొండ జలాలు, మార్కాపురం ప్రత్యేక జిల్లా సాధనకు కృషి చేస్తానని తెలిపారు. పశ్చిమ ప్రాంతం అభివృద్ధి కోసం మార్కాపురం లోనే స్థిరనివాసం ఏర్పరచుకొని, కార్యకలాపాలు ప్రారంభిస్తున్నట్లు మాగుంట తెలిపారు.



## పొదిలి లో వైయస్సార్ కాంగ్రెసు పార్టీ భారీ బైక్ ర్యాలీ

**- పాల్గొన్న చెవిరెడ్డి, అన్నా, జంకె**



అగ్ని న్యూస్,మార్కాపురం: నియోజకవర్గంలోని పొదిలిలో శనివారం ఉదయం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ లో ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి,మార్కాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా వెంకట రాంబాబు, ఏపీఐఐసీ చైర్మన్ జంకె వెంకటరెడ్డి పాల్గొన్నారు. పొదిలిలో కనివిని ఎరుగని రీతిగా బైక్ ర్యాలీకి యువకులు, నాయకులు, కార్యకర్తలు, జన సమూహంతో తరలివచ్చారు. బైక్ ర్యాలీకి వచ్చిన వారందరికీ ధన్యవాదాలు తెలుపుతూ ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి, మార్కాపురం నియోజకవర్గం వైఎస్ఆర్సిపి అభ్యర్థి శ్రీ అన్నా వెంకట రాంబాబు కి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఏపీఐఐసీ చైర్మన్ జంకె వెంకట రెడ్డి కోరారు.

## బైక్, ట్రాలీ ఆటో ఢీ

**- ఇద్దరు యువకులు మృతి**





అగ్ని న్యూస్,మార్కాపురం: బైక్, ట్రాలీ ఆటో ఢీకొన్న ఘటనలో ఇద్దరు యువకులు మృతి చెందిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. మార్కాపురం మండలం కొట్టాలపల్లి వద్ద బైకును ట్రాలీ ఆటో ఢీ కొనడంతో మార్కాపురం మండలం నికరంపల్లి గ్రామానికి చెందిన మీనిగ బ్రహ్మనాయుడు,గోపి లు అక్కడికక్కడే మృతి చెందారు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



# డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లో అంతా సిద్ధం



అగ్ని న్యూస్, మార్కాపురం: మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా శనివారం ఈవీఎంల పంపిణీ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా రిసెప్షన్ సెంటర్ లో ఉన్న ఎలెక్షన్ అధికారులకు శిక్షణ ఇచ్చారు.ఎలక్షన్ సిబ్బంది కి ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు.ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అధికారులు కృషి చేయాలని సూచించారు.



# ఓటు వేసే ముందు ఒక్క క్షణం ఆలోచించండి... నన్ను ఆశీర్వదించండి

**- వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు**

అగ్ని న్యూస్, మార్కాపురం: మార్కాపురం నియోజకవర్గ ప్రజలారా ఓటు వేసే ముందు ఒక్క క్షణం ఆలోచించండి... నాకు మీ అమూల్యమైన ఓటు వేసి ఆశీర్వదించండి అని మార్కాపురం వైయస్సార్ కాంగ్రెసు పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆయన అగ్ని ప్రతినిధితో మాట్లాడుతూ మంచిని గెలిపించండిమంచిని గెలిపించకపోతే మేము మా కుటుంబం ఏమై పోవాలి అని అన్నారు.అవతలి వ్యకి గెలిపించకపోతే చనిపోతాను అంటున్నాడు.పదవి మీద కాంక్ష ఎందుకు.ఎవ్వరి ఆస్తులు కబ్జా చేయడానికి అని ప్రశ్నించారు.ఈఎన్నికలు దౌర్జనానికి,కబ్జాదారులకు మంచికి జరుగుతున్న ఎన్నికలు అని గుర్తు చేసుకోండి అని అన్నారు.హిందువులు ఒక అయ్యప్పస్వామి దీక్ష ఏవిదంగా చేస్తారో,ముస్లింలు పవిత్ర రంజాన్ మాసంలో కఠిన ఉపవాస దీక్షలు ఎలా చేస్తారో, క్రిష్టియన్స్ గుడ్ ఫ్రైడే,క్రిస్మస్, ఈస్టర్ పర్వదినాలను ఎంత పవిత్రంగా దీక్షలు ఎలా చేస్తారో అలా గత 15 సంవత్సరాలు గా రాజకీయాల్లో కఠోర దీక్షలతో రాజకీయాలు చేశాను అనే విషయం గుర్తించాలి అని కోరారు.ఆస్తులు కొల్లగొట్టే వాళ్ళు కావాలా ,మీఆస్తులు పరిరక్షించే నాయకుడు కావాలా అనేది తేల్చుకోవాలి అని సూచించారు.నియోజకవర్గం లో ప్రశాంత వాతావరణం కోసం కృషి చేస్తామని స్పష్టం చేశారు. పునర్విభజనలో భాగంగా 2026వ సంవత్సరంలో మార్కాపురం పార్లమెంట్ గా ఏర్పడుతుంది. మన ముఖ్యమంత్రి వర్యులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఒక పార్లమెంట్ ను జిల్లా గా చేస్తాడు . అప్పుడు మన మార్కాపురం జిల్లాగా ఏర్పడుతుంది అని హామీ ఇచ్చారు.గతంలో 2000 సంవత్సరంలో ఏలాంటి రాజకీయాల్లో లేని రోజు మా తల్లిదండ్రుల పేరు మీద చారిటబుల్ ట్రస్ట్ ఓపెన్ చేసి ఫ్రీ అంబులెన్స్ లు,చదువు ఉండి ఆర్థిక పరిపుష్టి లేని పిల్లలకు చదువుకు సాయం చేయడం,మార్కాపురం నియోజకవర్గంలో తీవ్ర నీటి ఎద్దడి ఏర్పడడంతోకొన్ని లక్షలు వెచ్చించి నీటి ట్యాంకర్ లు ఏర్పాటు చేశాను.మరచిపోకండని విన్నవించుకున్నారు.గత 15 సంవత్సరాలు ఎమ్మెల్యే పదవిని అడ్డం పెట్టుకొని ఒక్క రూపాయ అవినీతి చేయలేదు, ముందు ముందు చేయబోను అని హామీ ఇచ్చారు.ఎమ్మెల్యే పదవి వల్ల నేను పొందింది ఒక్క తిరుమల దర్శనం తప్పా, ఎలాంటి లాభాపేక్ష లేదని గర్వంగాచెబుతున్నా అన్నారు.ఆస్తుల అమ్ముకొని రాజకీయం చేస్తున్న ఎలాంటి అవినీతి కి పాల్పడను అని ప్రకటించారు.వెలుగొండ ప్రాజెక్ట్ ప్రారంభించింది, పూర్తి చేసి జాతికి అంకితం చేసింది వైఎస్ కుటుంబమే అని,మార్కాపురం కు మెడికల్ కాలేజీ ఇచ్చింది మన జగనన్నే అని నియోజకవర్గ ప్రజలు గుర్తుంచుకుని రేపు జరగబోయే ఎన్నికల్లో మీరు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

